ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 25 అక్టోబరు, 2026 | పేజీలు : 08

భూముల రీసర్వే వేగవంతం కావాలి

అదనపు కలెక్టర్ ఎన్. రవి



ప్రజాపక్షం/హసన్‌పర్తి: భూ వివాదాలకు తావు లేకుండా చేపట్టిన భూ రీ సర్వే ప్రక్రియను రైతులు, స్థానికుల సహకారంతో సర్వేయర్లు వేగవంతంగా పూర్తి చేయాలన హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి, లక్నవరంలో భూములు కొలతల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్ని రోవర్లతో రీ సర్వే చేస్తున్నారని, ఇప్పటివరకు ఎన్ని ఎకరాల భూమిని రీ సర్వే చేశారని సర్వేయర్లను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూముల రీ సర్వే చేపడుతుండగా అక్కడ ఉన్న స్థానిక రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. భూముల రీసర్వే ప్రక్రియలో రైతులు, స్థానికులు సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా హసన్ పర్తి తహసిల్దార్ కిరణ్ కుమార్, సర్వేయర్ సుజాత, లైసెన్స్డ్ సర్వేయర్లు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరి నిర్మూలనకు సమష్టి కృషి

'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ ప్రతిమా సింగ్

ప్రజాపక్షం/మెదక్: వెట్టిచాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. కార్మికులకు బలవంతపు శ్రమ నుంచి విముక్తి కల్పించడంతోపాటు, వారి హక్కులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కార్మిక శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంస్థ సంయుక్తంగా వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెట్టిచాకిరి, బలవంతపు శ్రమకు గురవుతున్న కార్మికులను గుర్తించి, వారికి విముక్తి కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇటుక బట్టీలు, చేపలు, రొయ్యల పెంపక కేంద్రాలు, గనులు, రాతి క్వారీలు, వ్యవసాయ క్షేత్రాలు, ఇతర అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు ఈ ప్రచార వాహనం ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వెట్టిచాకిరి బాధితులు లేదా అలాంటి పరిస్థితులను గుర్తించిన ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 08069434343 కు సమాచారం అందించాలని కోరారు. అనంతరం వెట్టిచాకిరి నిర్మూలనపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేస్తామని అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక కళాజాత బృందం ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలు నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు సత్యేంద్ర ప్రసాద్, తిరుపతి, సయ్యద్ కౌముద్దీన్, సీడబ్ల్యూసీ చైర్మన్ ఉప్పలయ్య, మెదక్ సీఐ రాజశేఖర్, నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రైతులు ప్రత్యామ్నాయ
పంటల సాగుపై దృష్టి



కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రజాపక్షం/లింగాలఘణపురం: రైతులు ప్రత్యామ్నాయ పంట సాగుపై దృష్టిని సారించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మండలంలోని చీటూరు గ్రామంలో కే త్ బచావో గ్రామ సర్పంచ్ బర్ల గణేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఎల్ నీనో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు పంట సాగులో తగిన మార్పులు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ అవకాశం ఉందని దాదాపు 30 శాతం వర్షం లోటు ఏర్పడే పరిస్థితిలు ఉన్నాయని వారు తెలిపారు తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా వర్ష భావన పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందందున ప్రస్తుత నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలపై ముగ్గు చూపాలని వారు సూచించారు. నీటి వినియోగం తక్కువగా ఉండే ఆయిల్ ఫామ్ కంది శెనగ వంటి పంటలతో పాటు కూరగాయలు ఆకుకూరలు బత్తాయి జామ వంటి ఉద్యానవన పంట సాగు చేయడం వల్ల రైతులు అధికా ఆదాయం పొందవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏఓ అంబికా సోనీ ఆర్డీవో భాస్కర్ ఏడీఏ అపర్ణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మురళీధర్ రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నర్సయ్య, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో రైతు మృతి

ప్రజాపక్షం/టేకుమట్ల: టేకుమట్ల కేం ద్రానికి చెందిన సంపంగి బక్కయ్య తండ్రి ఓదెలు (68) రోజు వారిగా పనుల నిమిత్తం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి మోటర్ ఆన్ చేస్తున్న క్రమంలో పాము కాటు వేసినట్టు గుర్తించి వెంటనే చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం తరలించారు చికిత్స అందిస్తున్న సమయంలో మృతి చెందినట్లు వైధ్యులు తెలిపారు. కోడుకు, కోడాలు ప్రవళిక, సంపత్ పోలీసు స్టేషన్‌లో పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ జి అమూల్య తెలిపారు.

కుష్ఠు వ్యాధి గుర్తింపుకు ఇంటింటి సర్వే

ఖిలా వరంగల్‌లో 14 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమం


ప్రజాపక్షం/ఖిలా వరంగల్: జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఖిలా వరంగల్‌లోని గుండం చెరువు ప్రాంతంలో లెప్రసీ కేసుల గుర్తింపు కార్యక్రమం ప్రారంభమయ్యింది. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజారెడ్డి ఆదేశాల మేరకు ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సాజిదా, డాక్టర్ ఇక్తిదార్ ఆహ్మద్, డాక్టర్ అరుణ్ జోషి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 14 రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల్లో కుష్ఠు వ్యాధి అనుమానిత లక్షణాలను పరిశీలిస్తారని పేర్కొన్నారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. చర్మంపై లేత గోధుమ రంగు లేదా ఇతర రంగుల్లో మచ్చలు ఏర్పడడం, వాటిపై స్పర్శ జ్ఞానం తగ్గడం కుష్ఠు వ్యాధి లక్షణాలు కావచ్చని వివరించారు. అయితే మచ్చలు ఉన్నంత మాత్రాన కుష్ఠు వ్యాధిగా నిర్ధారించలేమని, వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే చేతులు, కాళ్లకు గాయాలు కావడంతో పాటు వైకల్యాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు. కుష్ఠు వ్యాధి వంశపారంపర్యంగా వచ్చేది కాదని, బ్యాక్టీరియా వలన సంక్రమిస్తుందని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా బహుళ ఔషధ చికిత్స అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ విభాగం వైద్యాధికారి డాక్టర్ మానస శ్యామల, స్థానిక వైద్యాధికారి డాక్టర్ వేద కిరణ్, డిపిఎంఓలు అనుపమ, వెంకన్న, డిప్యూటీ డిఈఎంఓ వెంకటేశ్వర్లు, డిపిఎచ్ఎన్ఓ మనోజ, డిసిపి ప్రకాష్‌రెడ్డి, ఎల్‌డి కంప్యూటర్ నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ సంజీవ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎల్ నినో ప్రభావంపై ఆందోళన వద్దు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ఎల్ నినో ప్రభావంతో వర్షపాతంలో హెచ్చుతగ్గులు, కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు.ముందస్తు జాగ్రత్తగా జల వనరులను పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు అనవసర ఖర్చులను తగ్గించుకుని, అవసరమైన మేరకు డబ్బును పొదుపు చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించడం ద్వారా భవిష్యత్ అవసరాలను ఎదుర్కోవచ్చని అన్నారు.కరోనా వంటి విపత్కర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని బయటపడిన మనం, ఎలాంటి క్లిష్ట పరిస్థితులనైనా సంయమనంతో, సమష్టి కృషితో ఎదుర్కోగలమని శ్రీనివాస్ అన్నారు. వదంతులు, అనవసర ఆందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ నీరు, ఆర్థిక వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

ధాన్యం అక్రమ రవాణా నియంత్రణకు సరిహద్దు చెక్ పోస్ట్ ఏర్పాటు



ప్రజాపక్షం/భూపాలపల్లి: మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ధాన్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శనివారం పౌర సరఫరాల శాఖ, పోలీస్, పంచాయతీ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర లభించేలా చూడటంతో పాటు, పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యాన్ని అక్రమంగా తెలంగాణలోకి తరలించకుండా నిరోధించేందుకు ఈ తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు తావులేకుండా, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. కాళేశ్వరం అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పోలీసు, పౌర సరఫరాల శాఖ అధికారులు సమన్వయంతో 24 గంటల పాటు నిరంతర తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. సరిహద్దు దాటి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, పోలీస్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఐదో డివిజన్ పరిధిలో ఎమ్మెల్సీ ఎన్‌రోల్ మెంట్

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : 5వ డివిజన్లో ఎమ్మెల్సీ ఓటర్ల ఎన్‌రోల్మెంట్ కార్యక్రమంలో దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు 5వ డివిజన్ అధ్యక్షు పున్నం చందర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఇన్చార్జి అయిన కుసుమ లక్ష్మీ నారాయణ నేతృత్వంలో ఇంటింటికి తిరిగి ఎమ్మెల్సీ ఫామ్ తీసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో దాసరి సమ్మన్న అరవింద నారాయణ గిరి రాజు మహేష్ అనిల్ బబ్బులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

బిఎస్ఐ హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/హనుమకొండ: 1956 అక్టోబర్ 14 నాగపూర్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సుమారు ఆరులక్షల అనుచరులతో బౌద్ధాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా హనుమకొండ అంబేద్కర్ సెంటర్ వద్ద గల బౌద్ధ విగ్రహం వద్ద ఈ నెల 14న బుద్ధ వందనం చేశారు. అనంతరం బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బీఎస్ఐ)హనుమకొండ జిల్లా నూతన కమిటీకి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు బీఎస్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉపాసకులు నక్క సుదర్శనం ఎన్నికల అధికారిగా, బీఎస్ఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల్ల అంబేద్కర్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఉపాసకులు జి.పరంధాములు, మంత్రి బాలయ్యలు శనివారం ప్రకటించారు.బిఎస్ఐ హనుమకొండ గౌరవ అధ్యక్షులుగా పెరుమాండ్ల కృష్ణస్వామి,అధ్యక్షులుగా జవ్వాజి కిషన్ ,ఉపాధ్యక్షులుగా దామెర నర్సయ్య, పెంబర్తి సాంబయ్య, తప్పెట సదానందం, కొంగర జగన్మోహన్,ప్రధాన కార్యదర్శిగా దండు మోహన్ సంయుక్త కార్యదర్శులుగా సంకే హరిప్రసాద్, అడ్లూరి పద్మ, ఎస్.పవన్ కళ్యాణ్.కోశాధికారిగా కె.లక్ష్మీ తులసి,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జంగిలి వెంకటస్వామి, కట్ట కుమార్, వస్కుల రవీందర్,కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ సోటాల మధుసూదన్, బందెల భద్రయ్య, జాన పట్ల సారయ్య, కొండ్రు నర్సింగ రావు, గాదం రమేష్, పెరుమాండ్ల మధున, రాచమల్ల పోచయ్య, పెండ్లి అశోక్ బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారని వారు తెలిపారు.

బహుజన ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



ప్రజాపక్షం/హనుమకొండ : బహుజనుల ఆత్మగౌరవం, సమానత్వం కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జాతీయ కన్వీనర్ కత్తి వెంకటస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధి కోసం బహుజనులంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. హనుమకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కత్తి వెంకటస్వామి గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పాపన్న గౌడ్ సేవలను స్మరించుకున్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను స్మరించుకుంటూ, ఆయన పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బహుజన వర్గాల ఆత్మగౌరవం, హక్కులు, సామాజిక పురోగతి కోసం ఆయన చేసిన పోరాటాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. పాపన్న గౌడ్ జీవిత చరిత్రను యువత తెలుసుకోవడంతో పాటు, ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజంలో ఐక్యత, సమానత్వం, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు అనంతుల రమేష్ గౌడ్, జూలూరి రంజిత్ గౌడ్, మార్క రవి గౌడ్, కూనూరు రంజిత్ గౌడ్, డాక్టర్ సోల్తి కిరణ్ గౌడ్, మాచర్ల శరత్ గౌడ్, మార్క విజయ్ కుమార్ గౌడ్, సంజయ్ గౌడ్, సోల్తి సారయ్య గౌడ్, ఏకాంతం గౌడ్, గోపి గౌడ్, రాంకీ గౌడ్, సాగర్ గౌడ్, విజయ్ గౌడ్, కుమార్ గౌడ్, తేజ, ప్రజాప్రతినిధులు, యువకులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

కళాక్షి ఫెస్టివల్‌లో ఆర్టిస్ట్ ఐశ్వర్య



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తున్న కళాక్షి ఫెస్టివల్ ఎడిషన్ టు లో భాగంగా వివిధ కళాకృతులు ఏర్పాటు చేయగా నామాని ఐశ్వర్య అద్భుతమైనటువంటి కళాకృతులను ఆవిష్కరించింది. శనివారం ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల బొమ్మలను గీసి ప్రదర్శనలో ఉంచింది. అంతేకాక కళాకృతులను ఆకట్టుకున్న ఆహుతులు కొంతమంది వీటిని కొనుగోలు కూడా చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఆర్టిస్ట్ నామాని ఐశ్వర్య మాట్లాడుతూ చిన్ననాటి నుండి బొమ్మల గీయడం చాలా ఆసక్తిగా ఉండేదని తమ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ స్థాయికి వచ్చానని తెలియజేసింది.ఈ కార్యక్రమం కాలోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కళాక్షి ఫౌండేషన్ వారికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఐశ్వర్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ ఐశ్వర్యతో పాటు తల్లిదండ్రులు సాంబయ్య, రమాదేవి పాల్గొన్నారు.

సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం



ప్రజాపక్షం/కమలాపూర్: ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణమే లక్ష్యంగా ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ లో శనివారం ఒక్కరోజే 60 ఇండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైనా ఎంపివో చేతన్ రెడ్డి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ఎల్‌నినో ప్రభావంతో భారతదేశ వ్యాప్తంగా నీటి కొరత ఏర్పడుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరు ఇంకుడు గుంత నిర్మాణం చేసుకోవాలని, ఊరు కోసం ఊరు చెరువు, ప్రతి గ్రామంలో పంట కుంట ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. దీనిలో భాగంగా కమలాపూర్ గ్రామానికి 150 ఇంకుడు గుంతలు నిర్మించి సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. కమలాపూర్ పాలకవర్గం ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో ఇంకుడు గుంతల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో ప్రజలందరూ నిర్మాణానికి ముందుకు వచ్చారని, ఆయన సంతృప్తికరంగా ఉందన్నారు. నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా వ్యవహరించాలని కోరారు. కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ పబ్బు సతీష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, ఈవో శ్రీనివాస్ రెడ్డి, రమణ, వార్డు సభ్యులు, నాయకులు మార్క అశోక్, పిల్లి సతీష్, ఆవునూరి తిరుపతి, ఎండపెల్లి మల్లారెడ్డి, రాంశెట్టి రాజయ్య, గంధసిరి అనిల్, గంధసిరి భిక్షపతి, మోటం నాగరాజు, షేక్ కాశీం, సంపత్, కుమార్, చందర్ సింగ్ పాల్గొన్నారు.

భీమదేవరపల్లి యువత రక్తదానం



ప్రజాపక్షం/భీమదేవరపల్లి: పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కాజీపేట డివిజన్ పరిధిలోని మడికొండ గార్డెన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మండల యువత పాల్గొని రక్తదానం చేశారు.రక్తదానం చేసిన వారిలో అదరి రాజేందర్, రాజేష్, కాతుల అజయ్ కుమార్, ఏల్ది వినోద్, గుల్ల తిరీష్, మేకల హరీష్, అమావర్షి, సందీప్, కృషిధర్, జయంత్, అరుణ్ ఉన్నారు.ఈ సందర్భంగా జక్కుల అనిల్ యాదవ్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి యువకుడు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు.రక్తదానం చేసిన యువతను ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ముల్కనూర్ ఎస్సై రాజు అభినందించారు.

ఫామ్ పాండ్ పనులు జెడ్‌పిసిఇఒ శేషాద్రి ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో వి బి జి రామ్‌జి పథకం కింద చేపట్టిన ఫారమ్ పాండ్ పనులను హనుమకొండ జడ్‌పిసిఇఒ శేషాద్రి శనివారం ఆకస్మిక తనిఖీ చేసి పనుల పురోగతిని పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపిడిఒ కిషన్ నాయక్,సర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్,టెక్నికల్ అసిస్టెంట్ కరుణాకర్,ఇసి ప్రదీప్,గ్రామపంచాయితీ కార్యదర్శి రాజి రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ ఆకుల మల్లన్న,రైతులు తెల మహేందర్ తదితరులు పాల్గొన్నారు. వేలేరులో ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ప్రారంభం గ్రామపంచాయితీ పరిధిలో40 ఇంకుడు గుంతలు మంజూరు కాగా ప్రతిఇంటికి ఇంకుడు గుంత నిర్మించేలా చర్యలు చేపట్టే కార్యక్రమంలో బాగంగా శనివారం గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి నిర్మాణ పనులను ప్రారంబించారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,గ్రామపంచాయితీ కార్యదర్శి విజయ,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

దుర్గ మృతి బాధాకరం

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ కార్యదర్శి పారిపెల్లి రాజేంద్రకుమార్ గంగపుత్ర కుమార్తె కాపరబోయిన శ్రీ దుర్గ గంగపుత్ర అనారోగ్య సమస్యతో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర అన్నారు.శ్రీదుర్గ మృతి విషయం తెలుసుకున్న ఆయన, వరంగల్‌లోని పారిపెల్లి రాజేంద్రకుమార్ గంగపుత్ర నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.అనంతరం టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ, చిన్న వయసులోనే శ్రీ దుర్గ మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఆమె మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి గంగపుత్ర సంఘం అండగా ఉంటుందని తెలిపారు.శ్రీదుర్గ జ్ఞాపకార్థం రానున్న రోజుల్లో ఆమె పేరు మీద పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఆయన ప్రకటించారు.సమాజానికి సేవ చేయడం ద్వారా శ్రీ దుర్గ జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు మరోసారి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, శ్రీ దుర్గ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

29వ తేదీన హుండీ లెక్కింపు

ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండలం లోని జీడికల్ గ్రామం లోని గల జీడి కంటి శ్రీ వీరచాల రామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల 29వ తేదీన గురువారం ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఉండి లెక్కింపు కార్యక్రమం, 1230 నిమిషాలకు లడ్డు పులిహోర ఫలహారములు తయారు చేయుటకు వేలంపాట నిర్వహించబడుతుందని, 2026 సంవత్సరంకు స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ పనుల నిమిత్తం కోసం మధ్యాహ్నం 100 గంటల సమయానికి కొటేషన్స్ స్వీకరించబడుతుందని దేవాలయ అధికారి వంశీ తెలిపారు.

రూ.70 లక్షలతో శ్మశానవాటిక రోడ్డు పనులు ప్రారంభం



ప్రజాపక్షం/చిట్యాలఃు చిట్యాల గ్రామంలో శ్మశాన వాటికకు వెళ్లే రహదారి నిర్మాణ పనులు ప్రారంభ మయ్యాయి. సిఆర్ఆర్ నిధులు రూ.70 లక్షలతో ఈ పనులు చేపట్టనున్నారు. గతేడాది శంకుస్థాపన చేసిన పనులు ప్రారంభం కాకపోవడంతో సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య ఈ విషయాన్ని జనరల్ బాడీ సమావేశాల్లో ప్రస్తావించారు. ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. పంచాయతీరాజ్ ఏఈ అరుణ, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్‌గౌడ్, వార్డు సభ్యులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభమ య్యేలా చొరవ చూపిన ఎంఎల్ఏకు సర్పంచ్ కృత జ్ఞతలు తెలిపారు. కాంట్రాక్టర్ పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైరం భద్రయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ చిలుముల రమణాచారి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/గణపురంఃు పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. గతంలో వివిధ కారణా లతో భర్తలు మృతిచెందగా పింఛన్లు వారికి సంబం ధించిన భార్యలకు వితంతు ఫించన్లను సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస శనివారం పంపిణీ చేశారు. లబ్ధిదారులకు ప్రభుత్వం పింఛన్ సౌక ర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం పట్ల లబ్ధి దారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పింఛన్ల ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పి స్తున్నట్లు తెలిపారు. గతంలో పింఛన్లు నిలిచిపో యిన అర్హులైన లబ్ధిదారులకు తిరిగి ప్రయోజనం అందించడం ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శన మన్నారు. పింఛన్ డబ్బులు అందుకోవడంతో లబ్ధి దారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిపిఎం ఒల్లాల కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/టేకుమట్లఃు మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన పోశాల రాజు శ్రీజ దంపతుల కుమారుడు రిత్విక్ మొదటి జన్మదిన వేడుకల్లో టేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పి రెడ్డి కృష్ణారెడ్డి, తొలి మాజీ జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి పాల్గొని చిన్నారని ఆశీర్వదించారు. ఈ సంద ర్భంగా చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో పంగిడిపల్లి సర్పంచ్ గంధం సారయ్య, కాంగ్రెస్ నాయకులు పొన్నన మేని ప్రవీణ్‌రావు, భాస్కర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికవడం హర్షనీయం



ప్రజాపక్షం/హసన్ పర్తి : రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీ లకు హసన్ పర్తి జడ్ పిఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు ఎంపికవడం హర్షణీయం అని 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొరై కిరణ్ కుమార్ అన్నారు.హైదరా బాద్ బోడుప్పల్లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీ లో హసన్ పర్తి జెడ్పీఎస్ఎస్ స్కూల్ నుంచి హసన్ పర్తి విద్యార్థులు ఎంపిక కావడం గొప్ప విషయమని అలాగే ఇటీవల జరిగిన 70వ రాష్ట్రస్థాయి యూ17 (ఎస్ జి ఎఫ్) ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి బాలబాలికల బాక్సింగ్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థా యిలో ఎంపికైన క్రీడాకారులుఎస్. తనుశ్రీ (ఎస్ ఆర్ కాలేజ్), ఎస్ లావణ్య (మాంటో సరి), బి వైష్ణవి (జడ్ పి హెచ్ఎస్ బాలికల హసన్ పర్తి), పి. పవన్, బి, అభి నవ్ (జడ్ పి హెచ్ఎస్ బాలికల హసన్ పర్తి) జి. విశ్వ తేజ, ఎన్. అమృత్ రాజ్(సెయింట్ మేరీ హసన్ పర్తి) విద్యార్థులు ఆదివారం 25,27 రెండు రోజులపాటు జరిగే బాక్సింగ్ పోటీలో డివిఆర్ అకాడమి బోడుప్పల్, హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని కోచ్ ఎస్ నరేందర్ దేవ్, ఎస్ పార్థసారథి (పి డి) తెలిపారు. ఈ సందర్భంగా 66 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొరై కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి జాతీయస్థాయిలో పథకాలు సాధించే క్రీడాకారు లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఖేలో ఇండియానిర్వహణకు పకడ్బందీ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం 66వ డివిజన్ అధ్యక్షులు గొరై కిరణ్ కుమార్ తాజా,మాజీ కార్పొరే టర్ గురుమూర్తి శివకుమార్, దేవస్థాన చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, గ్రామ పెద్దలు క్రీడాకారులని కోచ్ విద్యార్థులను అభినందించారు.

పర్యావరణాన్ని కాపాడండి



ప్రజాపక్షం/జఫర్‌గడ్: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్‌గడ్ ఆధ్వర్యంలో జఫర్‌గడ్ లోని పలు హోటల్లో రోజువారి చాయ్ వ్యాపారస్తులకు ప్లాస్టిక్ గ్లాసులు వాడుతున్నారు అట్టివారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాజు గ్లాసులు ఇస్తూ పర్యావరణంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తో అవగా హన కల్పించడం జరిగింది. అదే విధంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కుల్ల మోహన్ రావు మాట్లా డుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ మరియు చర్మవ్యా ధులు వస్తున్నందున ప్లాస్టిక్ వాడకం జఫర్‌గడ్ లో పూర్తిగా నిషేధించాలని హోటల్ యజమానులకు అవ గాహన కల్పించారు. అదే విధంగా శుక్రవారం పాల కుర్తి లో జరిగిన బ్లడ్ డొనేషన్ క్యాంపులో జఫర్‌గడ్ యువత బ్లడ్ డొనేషన్ క్యాంపులో బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది చెమన్న బోయిన అరుణ్ , ఓదెల శివమణి, మూడుకి లింగరాజు, వారికి జఫర్‌గడ్ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. జఫర్‌గడ్ లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ మామిడాల పూర్ణచం దర్ మాట్లాడుతూ ప్రోత్సాహ కార్యక్రమాలు ఉన్నందువ లన యువత మంచి కార్యక్రమాలకి సేవా కార్యక్రమా లకి ముందుకు వస్తుందని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో పంచాయితీ కార్యదర్శి దినేష్, వివేక్, ఉప సర్పంచ్ కోత్వాల కుమార్ అంచూర్ యుగంధర్ క్లబ్బు ప్రతినిధులు రేవూరి రమేష్, ముక్కాల భాస్కర్ రెడ్డి, కూరపాటి రాజు, మాద శ్రీధర్, భువనగిరి శ్రవణ్ కుమార్, గ్రామస్తులు పుర ప్రముఖులు పాల్గొనడం జరి గింది.

12వ రోజుకు చేరిన ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మె



ప్రజాపక్షం/భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవ ధిక సమ్మె శనివారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు ప్రధాన రహదారి నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, తమ న్యాయ మైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభు త్వాన్ని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ వైద్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించా లని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. చాలాకాలంగా సేవలందిస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే నిరవధిక సమ్మెకు దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

వైద్య సేవలకు అంతరాయం.. ప్రజలకు ఇబ్బందులు

జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమ్మె కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలకు అంతరాయం కలు గుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి జిల్లా అధ్యక్షుడు బడితల రమేష్, ప్రధాన కార్యదర్శి మధు, కార్యనిర్వాహక అధ్య క్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు డాక్టర్ రఘురాం, కోశా ధికారి శ్రీను, సలహాదారులు శ్రీనివాస్, ఆరోగ్య కార్యక ర్తలు, సిబ్బంది, ఔషధ నిపుణులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు ఉపాధి భద్రత కల్పించాలి



ప్రజాపక్షం/జనగామ టౌన్: పట్టణంలోని వీధి వ్యాపా రులకు ఉపాధి భద్రత కల్పించాలని సీపీఎం 3వ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వీధి వ్యాపారులు, మోడల్ మార్కెట్ అంశంపై జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు. జనగామలో సుమారు 600 పేద, దివ్యాంగులు, వితం తువులు, ఒంటరి మహిళలు వీధి వ్యాపారాలపై ఆధార పడి జీవిస్తున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా వ్యాపారులను తొలగించడం, ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల వారి జీవనోపాధి దెబ్బ తింటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొ చ్చిన వీధి వ్యాపారుల చట్టం 2014, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 89 ప్రకారం సమగ్ర సర్వే నిర్వహించి అర్హులకు వెండింగ్ సర్టిఫికెట్లు జారీ చేయా లని కోరారు. మున్సిపాలిటీలో టౌన్ వెండింగ్ కమిటీని ఏర్పాటుచేసి, వాపారులకు తగిన స్థలాలు కెటాయించా లని డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ నుంచి సిద్దిపేట ప్రధాన రహదారి, బస్టాండ్ చౌరస్తా పరిసరాలలో వ్యాపారాలు చేసుకుంటున్నవారికి ఉపాధి భద్రత కల్పిం చాలని కోరారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, కమిషనర్ రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉడుగుల కిష్టయ్య, గునిగంటి వెన్నెల, సందు పట్ల మంజుల, ఎనగందుల అనూష, దుర్గాప్రసాద్, తది తరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/పాలకుర్తి: పట్టభద్రుల ఓటరు నమోదు సహాయ కేంద్రాన్ని వినియోగించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు పోగు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఓటరు నమోదు సహాయ కేంద్రాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్ష ణలో ప్రతి ఓటు ఎంతో విలువైనది. పట్టభద్రుల గొంతుక ప్రజాస్వా మ్యంలో బలంగా వినిపించాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమైన దని ఆయన అన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కొని, ఓటరు నమోదుకు ముందుకు రావాలని కోరారు. ఓటరు నమోదు కోసం ఈ క్రింది ఫోన్ నెంబర్లు 9912490497 9052061580 సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో చెన్నూరు సర్పంచ్ కారుపోతల శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ కొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్

ప్రజాపక్షం/జనగామ: వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ కొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడు దలైనట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సందీప్‌కుమార్ ఝా తెలి పారు. శనివారం కలెక్టర్ ఒక ప్రకటన చేస్తూ 2026 నవంబర్ 1ని అర్హత తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. 01 నవంబర్ 2026 నాటికి కనీసం 3 సంవత్సరాల క్రితం డిగ్రీ పూర్తి చేసిన అర్హత కలిగిన అభ్య ర్థులు ఫారం 18 ధరఖాస్తులను ఎఈఆర్ఓ, నియమిత అధికారికి సమర్పించాలన్నారు. నవంబర్ 6 వరకు ఫారం 18 ధరఖాస్తులు స్వీకరిస్తామని, నవంబర్ 20 వరకు ముసాయిదా జాబితా తయారీ ముద్రణ ప్రక్రియ పూర్తి చేసి నవంబర్ 25న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారన్నారు. అదే రోజు నుండి డిసెంబర్ 10 వరకు క్లయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారని డిసెంబర్ 25లోగా వాటిని పరిష్కరించి సప్లిమెంట్లను సిద్ధం చేస్తారన్నారు. డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారన్నారు.

గోదావరి పుష్కర ఘాట్ పనులు ప్రారంభం

ప్రజాపక్షం/మంగపేటఃు మండలంలో గోదావరి పుష్కరాల సంద ర్భంగా గోదావరి నది ఒడ్డు పోదుమూరు సమీపంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చొర వతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల శాఖ నుండి గోదావరి పుష్కరాల ఘాట్ కు సుమారు 6.45 కోట్ల రూపాయలు మంజూరు కాగా ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు శనివారం గోదావరి పుష్కరా ఘాట్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ బి శ్రీనివాస్ జిపిఓ రాములు రెవిన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోండి

ప్రజాపక్షం/భూపాలపల్లి : అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని, ప్రజాస్వామ్యంలో తన ఓటు హక్కును సద్విని యోగం చేసుకోవాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణ రెడ్డి ఈ సందర్భంగా కోరారు. భూపాలపల్లి పట్టణంలో గ్రాడ్యు యేట్ ఓటరు నమోదు కార్యక్రమంపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గల్లీ గల్లీ తిరుగుతూ అవగాహన కల్పించారు. జయశం కర్ పార్కులో వాకర్స్‌ను, మున్సిపాలిటీ పరిధిలోని 16, 17, 29వ వార్డులు సుభాష్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి అర్హులైన పట్టభద్రులం దరూ వెంటనే గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు సెగ్గం సిద్దు, కటకం జనార్ధన్ స్థానిక నాయ కులు పాల్గొన్నారు.

నల్లబెల్లిని కరువు మండలంగా ప్రకటించాలి

సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం



ప్రజాపక్షం/నల్లబెల్లి : ఎలొనినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో వ్యవసాయంతోపాటు సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. శనివారం నల్లబెల్లి మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ ఆవరణలో సీపీఐ మండల కార్యదర్శి పరికి కర్నేలు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమార స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నల్లబెల్లి మండలాన్ని కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు . సమావేశంలో వక్తలు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా మండలంలో కేవలం 25 శాతం విస్తీర్ణంలో మాత్రమే వరి సాగు జరిగిందని తెలిపారు. సాగు చేసిన వరి పంటకు సైతం ప్రస్తుతం నీరు అందకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందని, మొక్కజొన్న, మిర్చి పంటలు కూడా ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.మండలంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీల ద్వారా నీటిని సరఫరా చేయడానికి సరిపడా నీటి వనరులు లేకపోవడంతో రానున్న రోజుల్లో రెండు, మూడు రోజులకు ఒకసారి మాత్రమే నీటిని సరఫరా చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. మద్యంతోపాటు అనవసర ఖర్చులు, వస్తు వినియోగానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవడంతోపాటు ఇంటింటికీ ఒక చెట్టు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం రైతుల పంట రుణాలను రద్దు చేయాలని, ఇతర బ్యాంకు రుణాలపై వడ్డీని మాఫీ చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. పంట సాగు చేయని ప్రతి ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరింది.ప్రజల్లో కరువు పరిస్థితులపై అవగాహన కల్పించేందుకు నవంబర్ 2న మండల కేంద్రంలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాలని తీర్మానించిన ది .ఈ సమావేశంలో చింతకింది కుమారస్వామి, నాగెల్లి ప్రకాష్, నాగెల్లి శ్రీనివాస్, కడియాల మనోహర్, కడియాల క్రాంతికుమార్, పాండవుల రాంబాబు, మామిండ్ల మోహన్‌రెడ్డి, కొనకటి వీరమల్లు, మామిండ్ల పెద్ద ఐలయ్య, బొద్దుల దశరథం, వార్డు సభ్యుడు పెద్దబోయిన రాజన్న, నాగెల్లి అనిల్, పిట్టల ప్రవీణ్, వక్కల చంద్రమౌళి, బూస కుమారస్వామి, మార్త యాదగిరి, వేముల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి

ప్రజాపక్షం/చిట్యాల : మండలంలోని నైన్‌పాక గ్రామంలోని శ్రీశ్రీశ్రీ నాపాక సర్వతోభద్ర లక్ష్మీ నరసింహస్వామి ఆది ఏకశిలా క్షేత్రాన్ని చల్లగరిగ వాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ బండి సంపత్‌కుమార్, డైరెక్టర్ ఇందిర ఆధ్వర్యంలో విద్యార్థులు ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బండి సంపత్‌కుమార్ మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన ఆలయం నైన్‌పాక గ్రామంలో ఉండడం భూపాలపల్లి జిల్లాకు గర్వకారణమన్నారు. ప్రభుత్వం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించి, క్షేత్ర ప్రాశస్త్యాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎడ్ల తిరుపతి, రవీందర్, సబిత, పరమేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎఎంసి వైస్ చైర్మన్ హరిబాబు



ప్రజాపక్షం/ఖానాపురం : ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఓర్సు మమత శేఖర్ కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఖానాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి శనివారం ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని పట్టభద్రులను కలిసి ఎంఎల్‌సి ఎన్నికలకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల ప్రసాద్‌రావు, సర్పంచ్ పిండి అనుష కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ శివరాత్రి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్‌కె కమలూద్దీన్, నాంచారి కుమారస్వామి, మేకల పరదయ్య, మంచి అశోక్, భూక్య స్వామి, బొంత శ్రీను, వల్లెపు సాయిలు, మేకల రాంబాబు, బొంత అశోక్, ఎస్‌కె యాకూబ్ పాషా, పాల్గొన్నారు.

దండు సమ్మన్న మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు



ప్రజాపక్షం/ నర్సంపేట: దండు సమ్మన్న మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఎంసిపిఐ (యూ) పార్టీ రాష్ట్ర నాయకురాలు వంగాల రాగ సుధ, కొత్తకొండ రాజమౌళిలు అన్నారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామానికి చెందిన ఎంసిపిఐ (యు) పార్టీ సీనియర్ కార్యకర్త దండు సమ్మన్న మృతి పట్ల ఎంసిపిఐ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శనివారం సమ్మన్న మృతదేహం పై ఎర్రటి వస్త్రం కప్పి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కేశెట్టి సదానందం ,అనుమాల రమేష్ ,కర్నే సాంబయ్య , కేశెట్టి సూరయ్య , దండు రవి , రామ్ రాజ్ పాల్గొన్నారు

ఎంఎల్‌సి ఎన్నికలలో పట్టభద్రుల పాత్ర కీలకం

ప్రజాపక్షం/రాయపర్తి : అర్హులైన ప్రతి ఒక్కరు పట్టభద్రుని ఓటు నమోదు చేసుకోవాలని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి మారపెల్లి సుధీర్ కుమార్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ఓటు నమోదు ప్రక్రియపై బిఆర్ఎస్ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పట్టభద్రులు నవంబర్ 6 వరకు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చొరవ తీసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుని పాత్ర కీలకమని అన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జీనుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, రాయపర్తి పాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రరెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు, కర్ర రవీందర్ రెడ్డి, బందెల బాలరాజు, తాళ్లపల్లి సంతోష్, చిలువేరు సాయి, భూక్య బద్రు నాయక్, వివిధ గ్రామాల నాయకులు, పాల్గొన్నారు.

నరకాసుర వధ ఉత్సవాలకు అడిషనల్ డిసిపికి ఆహ్వానం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : నవంబర్ 6న ఉర్సు గుట్ట కూర మైదానంలో నిర్వహించనున్న నరకాసుర వధ ఉత్సవాలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని అడిషనల్ డిసిపి రాయల ప్రభాకర్ తెలిపారు. శనివారం నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు డిసిపిని కలిసి పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా మరుపల్ల రవి మాట్లాడుతూ దీపావళి సందర్భంగా నవంబర్ 6న సాయంత్రం 6గంటల నుండి రాత్రి 9.30 గంటల వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలను తిలకించేందుకు ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జిల్లా ఉన్నతాధికారులతో పాటు వేలాది మంది వాహనాల్లో తరలివస్తారని వివరించారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కల్గకుండా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామని డిసిపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరుపల్ల గౌతమ్, దూడే బాలకుమారెల్లి, వనం కుమార్, కుండె రాజు, ఆవునూరు ఐలేశం, దాసరి రాజు, కుండే సదానందం, పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక సర్పంచుల అధ్యక్షతన చేపట్టాలి



ప్రజాపక్షం/నల్లబెల్లి : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 33, హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచుల అధ్యక్షతన నిర్వహించే గ్రామసభల ద్వారా పారదర్శకంగా చేపట్టాలని బీఆర్ఎస్ నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, మాజీ పిఏసిసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ డిమాండ్ చేశారు. శనివారం నల్లబెల్లిలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి మాట్లాడుతూ 2025 డిసెంబరులో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగి సర్పంచులు బాధ్యతలు చేపట్టినప్పటికీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో వారికి తగిన ప్రాధాన్యం కల్పించడం లేదని వారు విమర్శించారు. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 33, హైకోర్టు ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచుల అధ్యక్షతన నిర్వహించే గ్రామసభల ద్వారానే చేపట్టాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కమిటీ సభ్యుల ద్వారా జరుగుతున్న ఎంపిక ప్రక్రియను నిలిపివేసి, అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు.ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండలవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డాక్టర్ బానోతు సారంగపాణి, చెట్టుపల్లి మురళీధర్ హెచ్చరించారు.సమావేశంలో సర్పంచుల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు పులి రమేష్ గౌడ్, జాటో రవి చిన్న, గౌరవాధ్యక్షులు మచ్చిక రవి, క్లస్టర్ ఇంచార్జి ఇంగ్లీ శివాజీ, సర్పంచులు దండెం సంపత్, నాగేల్లి జ్యోతి ప్రకాష్, మంద సుజాత రాజిరెడ్డి గార్లతోపాటు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ పార్టీ నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ప్రజాపక్షం/రాయపర్తి : మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన నర్ర దేవేందర్ విద్యుత్ షాక్‌తో మరణించగా ఆయన పార్థివ దేహాన్ని శనివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 3వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రారెడ్డి, లేతకుల రంగారెడ్డి, తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, కృష్ణమూర్తి అయ్యగారు, చందు రాము, సంకినేని ఎల్లస్వామి, బొడ్డు రంగయ్య, పెద్దోజు నరేష్ భిక్షపతి, గౌని అఖిల్, పాల్గొన్నారు.

జిడబ్ల్యూఎంసి సిటీ ప్లానర్‌గా రవీంద్ర రెడేకర్

ప్రజాపక్ష/ఖిలా వరంగల్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్(జిడబ్ల్యూఎంసి) సిటీ ప్లానర్‌గా రవీంద్ర రెడేకర్ నియమితులయ్యారు. గతంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇన్‌చార్జి సిటీ ప్లానర్‌గా విధులు నిర్వహించిన ఆయనకు జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి లభించింది. పదోన్నతి అనంతరం జిడబ్ల్యూఎంసి సిటీ ప్లానర్‌గా పోస్టింగ్ ఇచ్చారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రజాపక్షం/ వరంగల్ : ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం)లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలుపుతూ శనివారం వారికి మద్దతుగా బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, జిల్లా కార్యదర్శి గోలి సంధ్య ధర్నా లో కూర్చున్నారు. ఈసందర్భంగా బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని 12 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 17 విభాగాలలో పనిచేస్తున్న 17వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి అప్పటివరకు పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి మూడు సంవత్సరాలు గడిచిన ఆ ప్రయత్నాలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 90 శాతం పేద మధ్యతరగతి ప్రజలకు వీరి ద్వారానే వైద్యం అందుతున్నాయని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి గత కొన్ని నెలల నుండి రాష్ట్రంలో ప్రత్యక్షంగా ఎక్కడ అమ్మబడటం లేదని ప్రజా వైద్య పైన ఈ ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా నాయకులు తంగేళ్ల సుజాత, పిట్టల శ్రీలత, సృజన ,మాధవి పాల్గొన్నారు

రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలి

ప్రజాపక్షం/జనగామ:రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో వైద్య చికిత్స అందించి వెంటనే ప్రాణాలు కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పిఎం రాహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రమాద బాధితులకు చికిత్సఖర్చులతో సంబంధం లేకుండా సమీపంలోని అస్పటల్స్‌లో తక్షణ వైద్య సేవలు అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాద బాధితుల చికిత్స పథకం 2025 కింద పిఎం రాహత్ పథకం అమలుపై రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌తోకలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా జిల్లా అధికారులతో సమీక్షించారు. పిఎం రాహత్ పథకం అమలు విధానం, హాస్పటల్ బాధతులకు వైద్య సేవలు అందించే ప్రక్రియ, ప్రమాద వివరాల నమోదు క్లెయిమ్‌ల ఆమోదం, నిధుల విడుదల తదితర అంశాలు తెలుసుకోవాలన్నారు. గోల్డెన్ అవర్‌లో తగిన చికిత్స అందించడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు యని, ప్రమాధ బాధితులను చికిత్స ఖర్చుల గురించి ఆలోచించకుండా సమీపంలోని ప్రభుత్వ ప్రైయివేట్ హాస్పటల్‌కు తరలించాలన్నారు. పిఎం రాహత్ పథకం కింద అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు లక్షా 50వేల రూపాయలు ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. పిఎం రాహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏటా



సుమారు వంద కోట్ల వరు ఆరోగ్యశ్రీ నిధులను ఆదా చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వాణిశ్రీ, ఈఈ పిఆర్ ఈఈ రవీందర్, డిపిఓ వెంకట్‌రెడ్డి, సూపరింటెండ్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐఐటిలో సీటు సాధించిన విద్యార్థికి చేయూత

ప్రజాపక్షం/తొర్రూరు: పట్టణ కేంద్రానికి చెందిన చెరుకు లక్ష్మి సంజీవల కుమారుడు ఉమేశ్‌చంద్ర మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ ఐఐటీలో సీటు సాధించిన సందర్భంగా వారి తల్లిదండ్రులకు శనివారం తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉమేశ్ చంద్ర తన ఉన్నత చదువులను పూర్తి చేసుకునే వరకు తన వంతు సహాయ, సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. నిరుపేద విద్యార్థి భవిష్యత్తుకు ప్రతీ ఒక్కరూ అండగా నిలిచి ఉన్నత విద్యను ప్రోత్సహించాలన్నారు. ఉమేశ్‌చంద్ర భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి తన తల్లిదండ్రులకు, తొర్రూరు పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం దొంతోజు కిరణ్, వంశీలు ఉమేశ్‌చంద్రను అభినందించారు.

ఆడబిడ్డ జన్మించిన దంపతులకు ఆర్థిక సాయం



ప్రజాపక్షం/గూడూరు:గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మర్రిమిట్ట గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆచరణలో చూపి ఆదర్శంగా నిలిచింది. గ్రామంలో ఎవరి ఇంట్లోనైనా ఆడపిల్ల జన్మిస్తే రూ 5000 ఆర్థిక సాయం అందజేస్తామని ఇచ్చిన మాట ప్రకారం శనివారం బంధాలగడ్డ తండాలో ఒక కుటుంబానికి ఈ సాయాన్ని అందజేవారు. బంధాలగడ్డ తండాకు చెందిన మాలోత్ ఈరు అల్లుడు గణేష్ బాను ప్రియ దంపతులకు ఇటీవల ఆడబిడ్డ జన్మించింది. విషయం తెలుసుకున్న గ్రా సర్పంచ్ బానోత్ పూర్ణచందర్ దంపతుల ఇంటికి వెళ్లి రూ 5000 నగదును స్వయంగా అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ లక్ష్యమని ఆడపిల్లల భవిష్యత్తుకు భరోసాగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వాంకుడోత్ రవి వార్డు సభ్యులు రాకేష్ వి జగన్ బాలు రమేష్ వెంకటేష్ కిషన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

అటవీ సరిహద్దు వివాదాలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/ములుగు:అటవీ సరిహద్దు వివాదాలను పరిష్కరిస్తూ భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్ర స్థాయిలో సర్వే పనులను పర్యవేక్షించాలని సూచించారు. శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రీ సర్వే పురోగతి, సర్వే బృందాల ఏర్పాటు, అటవీ సరిహద్దు వివాదాల పరిష్కారంపై సమీక్షించారు. ములుగు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రీసర్వేకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని లోకేశ్‌కుమార్ సూచించారు. అటవీ సరిహద్దులకు సంబంధించి ఉన్న సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న



రైతులకు సైతం సర్వే తేదీలను ముందుగానే తెలియజేసి వారు పాల్గొనేలా చూడాలని స్పష్టం చేశారు. రీసర్వే వివరాలను క్షేత్రస్థాయి రిజిస్టర్లలో నమోదు చేసి రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ కృష్ణవేణి, సర్వే, భూ రికార్డుల శాఖ సహాయ సంచాలకులు కిషన్ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్లు నితీష్, మల్లేశ్వర్‌రావు, సర్వేయర్ గుణవంత్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ములుగు జిల్లాలో 12న యువజనోత్సవాల పోటీలు

సాంస్కృతిక పోటీలు

ప్రజాపక్షం/ములుగు:స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా ములుగు జిల్లాలో నవంబర్ 12న జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి బి రామ్మోహన్ తెలిపారు. బండారుపల్లి రోడ్డులోని గిరిజన భవన్‌లో ఉదయం 9గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 15 నుండి 29 ఏళ్లలోపు యువతీ యువకుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు జానపద నృత్యం, జానపద గీతాలు, చిత్రలేఖనం, వీధి నాటకం, కవితా రచన అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారు నిబంధనల మేరకు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనవచ్చని వివరించారు. ఆసక్తి గల వారు https://mybharat.gov.in /vbyld..2027 వెబ్‌సైట్‌లో తప్పని సరిగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీల రోజున రిజిస్ట్రేషన్ ప్రతితో పాటు ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు తీసుకురావాలని తెలిపారు. గత మూడేళ్లలో జాతీయ యువజనోత్సవాల్లో పాల్గొన్నవారు అర్హులు కారని, ఒక్కొక్కరు ఒక అంశంలో మాత్రమే పాల్గొనాలని స్పష్టం చేశారు. అర్హులైన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఐడి ఓసిలోని జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో లేదా 9 676534013 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.



గూడూరులో ఎమ్మెల్సీ ఓటర్లు నమోదు కార్యక్రమం

ఓటు నమోదు చేసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ చందర్ రెడ్డి హాజరైన మండల పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు

ప్రజాపక్షం/గూడూరు:మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్ డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్ ఆదేశాల మేరకు గూడూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి తన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకున్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకొవాలని పార్టీ శ్రేణులు గ్రామ గ్రామాన అర్హులను గుర్తించి ఓటు నమోదు ప్రక్రియను విజయవంతం యేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారవత్ బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు బొల్లికోండ మధు మండల నాయకులు రసమల్ల యాకయ్య సమ్మెట శ్రీనువాస్ అరైం వీరస్వామి స్థానిక సర్పంచ్‌లు మంగీలాల్ పుర్ణచందర్ మమత బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీనగర్‌లో బోర్‌వెల్ రీఛార్జ్ పనులకు శంకుస్థాపన



ప్రజాపక్షం/గోవిందరావుపేట:భూగర్భ జలాలను ఒడిసిపట్టేందుకు గాంధీనగర్ గ్రామ పంచాయతీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో బోరెవెల్ రీచార్జ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికారి వెంకయ్య హాజరై భూమి పూజ పనులను ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని ఆకాశం నుండి భూమి పై పడే ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టి తాగు సాగు నీటి అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్మద ఉప సర్పంచ్ వల్లపు మహేష్, వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, తేజావత్ హుని, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఓపెన్ హౌస్ పోలీస్ స్టేషన్

ప్రజాపక్షం/కన్నాయిగూడెం:కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ముప్పనపల్లి జడ్పిహేచెన్ పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ పోలీస్ స్టేషన్ కార్యక్రమాన్ని శానివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఆయుదాలను పోలీస్ సిబ్బంది అత్యవసర సమయాల్లో ఎవిదంగా ఉపయోగిస్తారో ఎస్సై సతీష్, విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్‌స సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు పనులను ప్రారంభించిన జిల్లా అధికారి

ప్రజాపక్షం /తాడ్వాయి:మండలంలోని లింగాల గ్రామపంచాయితీ పరిధిలోని కోడిశాలలో విజిరామ్‌జి బోర్ వెల్ రీఛార్జ్ పిట్ ఇంకుడు గుంతలు పనులను జిల్లా అధికారి డిపిఓ వెంకయ్య గారు సర్పంచ్ మొగుళ్ళపల్లి రవీందర్ గారి ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సారయ్య గారు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి తిరుపతిరెడ్డి పరామర్శ

ప్రజాపక్షం/తొర్రూరు: మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన బొమ్మెర మహేందర్‌గౌడ్ ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. శనివారం తిరుపతిరెడ్డి చెర్లపాలెం గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్, ఉప సర్పంచ్ జినుగ రవీందర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎక్కటి నాగిరెడ్డి, మండల నాయకులు అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బీరెల్లి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ ఏడవ డివిజన్‌లో శనివారం స్మార్ట్ రేషన్ కార్డ్ ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్, ఏడవ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులుపోల్ లక్ష్మణ్ , కాంగ్రెస్ నాయకులు బొంత రామకృష్ణ, కట్ల రఘు, ఇ. లక్ష్మి రెడ్డి, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కను కుంట్ల రవికుమార్, భక్తాంజనేయ స్వామి అయ్య శ్రీమన్నారాయణ, ఉప్పుల గణేష్, రేషన్ డీలర్ నంద నరసయ్య పాల్గొని స్మార్ట్ కార్డులను అందజేసినారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ...



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని ఏదుల్లాపూర్ అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా ఇంచార్జ్ డీడబ్ల్యూఓ హేమభార్గవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లల హాజరు, పౌష్టికాహారం పంపిణీ, కేంద్రం పరిశుభ్రత, ప్రీ స్కూల్ విద్యా కార్యక్రమాలు, అంగన్‌వాడీ సేవల అమలును పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మెను ప్రకారం చిన్నారులకు వంట చేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహార సేవలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట: పెద్ద శంకరంపేట మండల కేంద్రానికి చెందిన ప్రకాశం సేట్, సిద్దు సేట్‌లు అనారోగ్యంతో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బద్దూరం గ్రామానికి చెందిన ధోబ్బ బేతయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

నార్సింగి 33/11 కెవి సబ్‌స్టేషన్‌కు రూ.25.88 లక్షలు మంజూరు

ఎస్‌పిడిసిఎల్ చైర్మన్ జితేష్ పాటిల్

ప్రజాపక్షం/పావన్నపేట : తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ద్వారా మెదక్ డివిజన్, పాపన్నపేట సబ్‌డివిజన్ పరిధిలోని నార్సింగి 33/11 కెవి సబ్‌స్టేషన్ కు సివిల్ వర్క్స్ నిర్మాణానికి రూ.25.88 లు మంజూరు అయ్యాయని ఎస్‌పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.జితేష్ పాటిల్ తెలిపారు. సింగిల్ కంట్రోల్ రూమ్ నిర్మాణం,గేట్ పిల్లర్లతో కూడిన బయటి ఫన్సింగ్ నిర్మాణం, అంతర్గత ఫన్సింగ్ ఏర్పాటు, స్విచ్ యార్డ్‌లో మెటల్ వేయడం, సి ఆర్ ఎస్ రైజింగ్ సైడ్ పిల్లర్ల ఎత్తు పెంచే పనుల నిమిత్తం రూ. 25 లక్షల 87 వేల, 967 రూపాయలు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు ఉత్తర్వులు జారీ చేశారు.

కాంగ్రెస్ నాయకులకు ప్రజలే బుద్ధిచెబుతారు

ప్రజాపక్షం/శివ్వంపేట : దొంతి గ్రామ కాంగ్రెస్ నాయకులకు ప్రజలే బుద్ధిచెబుతారని బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి బుద్దుల భిక్షపతి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారని, అది జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు పార్టీలో చేరిన వారు మా పార్టీవారు కాదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీవారు కాదని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని చాలెంజ్ విసిరారు. కాంగ్రెస్‌పార్టీ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ పార్టీ నుంచి మరికొంత మంది బీఆర్ఎస్‌లో చేరడం జరుగుతుందని అన్నారు. ఫేక్ న్యూస్ ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.

రైతులు శాస్త్రీయ సాగు పద్ధతి పాటించాలి



ప్రజాపక్షం/అల్లాదుర్గం: చిల్వెర గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి నెలవంక ఆధ్వర్యంలో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట మార్పిడి తప్పనిసరిగా పాటించాలని నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, పంట అవశేషాల నిర్వహణ, పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.నేల సారవంతంగా ఉండేలా నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, స్థానిక పరిస్థితులకు అనుకూలమైన పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. వ్యవసాయ పెట్టుబడి ఖర్చులను తగ్గిస్తూ, మెరుగైన దిగుబడులు అధిక లాభాలు పొందేందుకు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించాలని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు లక్ష్మి, నవీన్, విఠల్ రావు, ఆత్మ సిబ్బంది కిరణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు



ప్రజాపక్షం/మెదక్ : మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళా కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఈ నెల 26వ తేదీ సోమవారం మెదక్‌లోని గుల్షన్ క్లబ్‌లో గర్ల్స్ కబడ్డీని నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణులు 75 కిలోల లోపు బరువు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులను జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారిణులు ఈ అవకాశాన్ని జిల్లాలోని మహిళా కబడ్డీ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు హెడక్ కమిటీ చైర్మన్ ఎల్లన్న గౌడ్, కన్వీనర్ కే. శివకుమార్ గౌడ్, రవికుమార్ 8885728286, కుమార్ 9989175382 సంప్రదించాలని సూచించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో టీ-ఫైబర్ సేవలు ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/మెదక్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో టీఫైబర్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో టీఫైబర్ సేవల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఐటీ శాఖ ఆదేశాల మేరకు ప్రైవేట్ ఇంటర్నెట్ సేవల స్థానంలో టీఫైబర్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్నెట్ వినియోగం, అవసరాలు, సామర్థ్యాన్ని అంచనా వేసి సమగ్ర ప్రణాళికతో సేవలను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి జోజి, ఈడీఎం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులోకి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం



ప్రజాపక్షం/మనోహరాబాద్ : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించేందుకు వీలుగా మండల కేంద్రమైన మనోహరాబాద్‌లో ఐకేపీ (ఇందిరా క్రాంతి పథం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం గ్రామ సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల మేరకు విక్రయించుకోవాలని సూచించారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా,సజావుగా జరిగేలా అవసర మైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు ప్రైవేటు వ్యాపారులపై ఆధారపడకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. రైతులకు ప్రయోజనం చేకూరేలా కొనుగోలు కేంద్రం సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన

లద్నూర్‌లో ఆటపాట..
నాటికలతో కళాజాత



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : ఎల్ నినో ప్రభావంతో ఎదురయ్యే కరువు పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం మద్దూరు మండలం లద్నూరు గ్రామంలో ఆటపాటలు, నాటికల ద్వారా చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనుకరాజు, మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని, నీటిని వృధా చేయరాదని, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణసాస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ జి.వి. వెన్నెలక్క ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తెలంగాణసాస్కృతిక సారథి గజ్వేల్ బృందం లీడర్ పిల్లిట్ల శ్యామ్, పుల్లూరు యాదగిరి, పిన్నింటి రత్నం, ధూల్మిట్ట గద్దర్ గెంటే మరి ప్రసాద్, ఎన్. కనుకయ్య, పి. శ్రీనివాస్, ఎ. సిద్దులు, డప్పు తండ భిక్షపతి, బండారు నర్సయ్య, పద్మ, శైలజ, మమత, గ్రామ మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీష్‌రావుకు దసరా శుభాకాంక్షలు



ప్రజాపక్షం/పటాన్‌చెరు : దసరా పండుగ సందర్భంగా మాజీ మంత్రి బీఆర్ఎస్ శాసన సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు. హరీష్ రావు కు ఇస్నాపూర్ ఇంద్రేశం మున్సిపల్ పాలక వర్గ సభ్యులు, మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి ఇరు మున్సిపాలిటీల చైర్మన్లు కౌన్సిలర్లు ,కో ఆప్షన్ సభ్యులు ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీష్‌రావును కలిశారు. ఈ సందర్భంగా రెండు మున్సిపాలీటీల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు హరీష్‌రావుకు వివరించారు. ప్రజలు నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు సుమలత, శ్రీకాంత్ ,ప్రమీల సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి ,అంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బంగారం, ఫోన్, డబ్బులు అప్పగించి నిజాయితీ చాటుకున్న పోలీసులు



ప్రజాపక్షం/పావన్నపేట: ఏడుపాయల ఆలయ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది శ్రీకాంత్, భూపాల్ నిజాయితీని చాటుకున్నారు. శనివారం ఏడుపాయల ఆలయ గోపురం వద్ద వారికి ఒక నల్లటి బ్యాగు దొరికింది. దానిని తెరిచి చూడగా ఒక ఐఫోన్, రూ.10 వేల నగదు, రెండు బంగారు ఉంగరాలు ఉన్నాయి. వెంటనే ఆ బ్యాగును తీసుకొని ఆలయ ఈఓ కార్యాలయానికి వెళ్లి, యజమాని కోసం వేచి ఉన్నారు. ఇంతలో కూకట్‌పల్లికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి అక్కడికి వచ్చి తన బ్యాగు పోయిందని తెలిపాడు. బ్యాగులోని వస్తువుల వివరాలను అడిగి నిర్ధారించుకున్న అనంతరం, ఆలయ ఈఓ సమక్షంలో బ్యాగును యజమానికి అప్పగించారు. దొరికిన విలువైన వస్తువులను భద్రంగా ఉంచి, వాటిని యజమానికి తిరిగి అందించిన పోలీసు సిబ్బంది శ్రీకాంత్, భూపాల్ నిజాయితీ, బాధ్యతాయుతమైన విధి నిర్వహణను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు, ఐపీఎస్ అభినందించారు. విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో వ్యవహరిస్తూ ప్రజలకు పోలీసు శాఖపై నమ్మకాన్ని మరింత పెంచాలని ఈ సందర్భంగా సూచించారు.

ఏడుపాయల భక్తుల సమస్యలు పరిష్కరించండి



ప్రజాపక్షం/పావన్నపేట : ఏడుపాయల శ్రీ వనదుర్గామాత ఆలయానికి వచ్చే భక్తులకు తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో శనివారం ఆలయ సిబ్బంది ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. క్షేత్రంలో బెల్టు షాపులు తొలగించాలని, సురక్షిత స్నానఘాట్లు నిర్మించి పాత వాటికి మరమ్మతులు చేయాలని కోరారు. మహిళలకు దుస్తులు మార్చుకునే గదులు, భక్తులకు డార్మెటరీలు, పార్కింగ్, తాగు నీరు, చలువ పందిళ్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భక్తుల నుంచి భారీగా ఆదాయం వస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించక పోవడం విచారకరమని విమర్శించారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే బీజేపీ, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మణ్ రావు, బాగేష్, జగదీశ్వర్, మహేశ్వరి, సుమలత, గోపాల్, బాగయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతర కృషి

ప్రజాపక్షం/ సిద్దిపేట : పోలీస్ శాఖ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తుందని., పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీపేరుమాళ్ సూచించారు. పోలీస్ ఫ్లాగ్ డే దినోత్సవ వేడుకల వారోత్సవాలలో భాగంగా శనివారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీహెచ్ఎస్ బక్రిచెప్యాల్, ఎంపీపీఎస్ నాచారపల్లి, జెడ్పీహెచ్ఎస్ రంగదాంపల్లి, జెడ్పీహెచ్ఎస్ దుద్దెడ, ఇందిరానగర్ హైస్కూల్, ఎంపీపీఎస్ మిట్టపల్లి, జెడ్పీహెచ్ఎస్ ఎస్సన్‌పల్లి, టీజీ రెసిడెన్షియల్ స్కూల్ ఎస్సన్‌పల్లి, సిటిజెన్ స్కూల్, క్రాంతి స్కూల్ మరియు మెరిడియన్ స్కూల్‌కు చెందిన 800 మందికి పైగా పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాలపంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ నిర్వహించే వివిధ విధులు, శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానం యొక్క ప్రాధాన్యాన్ని అధికారులు వివరించారు. సీసీ కెమెరాల ప్రాధాన్యం, షీ టీమ్స్, డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ పనితీరును ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు చూపించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసే విధానం, దర్యాప్తు ప్రక్రియతో పాటు అత్యవసర సమయాల్లో డయల్ 112 సేవలను ఎలా ఉపయోగించాలో వివరించారు.



సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల విధివిధానాలు, మాదకద్రవ్యాల ((డ్రగ్స్) దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల భద్రత కోసం ప్రత్యేకంగా పనిచేస్తున్న షీ టీమ్స్ మరియు భరోసా కేంద్రం అందించే సేవల గురించి స్పష్టం చేశారు.

విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఈ పరికరాలు, ప్రదర్శనలను తిలకించి, పోలీస్ అధికారులను పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈసందర్భంగా సిపి రశ్మీ పేరుమాల్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరాల బారిన పడినప్పుడు వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, అత్యవసర పోలీస్ సహాయం కోసం డయల్ 112ను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ కుశాల్కర్ , అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ,ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలం లోని ఈరవెన్ను గ్రామానికి చెందిన లొంక రేఖ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాదరి కుమార స్వామి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిరు సోమేశ్వర్ లు మాట్లాడుతూ, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనె అశోక్, నాయకులు గోనె మహేందర్ రెడ్డి, ముస్కురాము, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార శంఖారావంకు తరలిన స్వర్ణకారులు

ప్రజాపక్షం/భూపాలపల్లి : స్వర్ణకారుల సంక్షేమం, వృత్తి పరిరక్షణ, హక్కుల సాధన కోసం శనివారం హైదరాబాదులో నిర్వహించిన స్వర్ణకార శంఖారావం బహిరంగ సభకు భూపాలపల్లి పట్టణం నుంచి స్వర్ణకారులు వెళ్లినట్టు పట్టణ అధ్యక్షుడు కొండపాక శంకరాచారి తెలిపారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జీవో నంబర్ 272ను సవరించి అమలు చేయాలని, 50 ఏళ్లు నిండిన వారికి నెలకు రూ.5 వేల పింఛన్ అందించాలని, బ్యాంకు అప్రైజర్లకు సమాన కమిషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ కు తరలిన వారిలో పట్టణ ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటేశ్వర్లు, కోశాధికారి కొండపర్తి కార్తీక్, ఉపాధ్యక్షుడు కొండపాక శివకుమార్, సహాయ కార్యదర్శి కోమురోజు లింగమూర్తి పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌ను పునరుద్ధరించాలి

ప్రజాపక్షం/పాలకుర్తి : మండలం లోని గూడూరు గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ భవనాన్ని పునరుద్ధరించాలని బిజెపి నాయకులు అన్నారు. శనివారం బిజెపి నాయకులు సందర్శించి పేద విద్యార్థుల వసతి కోసం దాతలు ఉచితంగా అందించిన ఎకరం భూమిలో, ప్రభుత్వ నిధులతో రూ.21 లక్షల వ్యయంతో నిర్మించిన హాస్టల్ భవనం నిరుపయోగంగా ఉండటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు రవి కుమార్, నాయకులు నిరంజన్ రెడ్డి, వంశి తదితరులు పాల్గొన్నారు.

ప్యానెల్ న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థలో పర్యవేక్షణ మార్గదర్శక సమావేశం

ప్రజాపక్షం/సంగారెడ్డి ; సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్యానెల్ న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సిల్ (ఎల్‌ఏడిసి) వ్యవస్థలో ప్రథమ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి కె. జయంతి శనివారం సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో పర్యవేక్షణ మార్గదర్శక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ప్యానెల్ న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సిల్ ద్వారా అర్హత కలిగిన అవసరమైన వ్యక్తులకు అందిస్తున్న న్యాయ సహాయ సేవల పనితీరును న్యాయమూర్తి సమీక్షించారు. ఉచిత న్యాయ సహాయం పొందేందకు అర్హులైన ప్రతి వ్యక్తికి సమర్థవంతమైన న్యాయ ప్రాతినిధ్యం అందించాలని ఆర్థిక, ఇతర ఇబ్బందుల కారణంగా ఏ అర్హుడూ న్యాయానికి దూరం కాకుండా చూడాలని ఆమె సూచించారు. న్యాయ సహాయ సేవల నాణ్యతను మెరుగుపరచడం న్యాయ సహాయ న్యాయవాధుల పనితీరును బలోపేతం చేయడం లబ్దిదారులకు సకాలంలో సహాయం అందించడం వంటి అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. కేసు రికార్డులను సక్రమంగా నిర్వహించడం, కేసుల పురోగతిని పర్యవేక్షించడం క్లెయింట్లకు వృత్తిపరమైన సహకారం అందించడం అప్పగించిన భాధ్యతను అంకితభావం, జవాబుదారీతనంతో నిర్వర్తించడం యొక్క ప్రాముఖ్యతను కూడా



వివరించారు. నిందితులు, ఇతర అర్హత కలిగిన లబ్దిదారుల హక్కులను పరిరక్షిస్తూ న్యాయ సేవల అధికార సంస్థల చట్టం 1987 లక్ష్యాలకు అనుగుణంగా న్యాయానికి అందుబాటును నిర్దారించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ప్యానెల్ న్యాయవాదులు ,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో న్యాయ సహాయ సేవలను సమర్థవంతంగా అమలు చేయడం, న్యాయ సహాయ సేవల పంపిణి వ్యవస్థను మరింత మెరుగుపరచడం వంటి అంశాలపై పాల్గొన్న వారు చర్చించారు. న్యాయ సహాయ వ్యవస్థను బలోపేతం చేయడం ,న్యాయ సహాయ సేవలందించే వారి సామర్థ్యాన్ని పెంపొందించడం అర్హత కలిగిన ప్రతి లబ్దిదారునికి ఉచిత సమర్థవంతమైన న్యాయ సేవలు అందేలా చూడడం ఈ సమావేశం ప్రదాన ఉద్దేశ్యం.

శ్రీమన్నారాయణుని దర్శించుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

ప్రజాపక్షం/సంగారెడ్డి ; రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి పట్టణంలోని ప్రముఖ ఆద్యాత్మిక క్షేత్రం వైకుంఠ పురంలోని శ్రీ మన్నారాయణను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ,ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ శ్రీ మన్నారాయణుని ప్రార్థించారు.



వరి సాగు వద్దు... ఆరుతడి పంటలే బెస్ట్



ప్రజాపక్షం, కమలాపూర్: కమలాపూర్ మండలంలోని గుండేడు గ్రామంలో నిర్వహించినటువంటి కేయత్ బచావో అభియాన్ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ... ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వలన ఉష్ణోగ్రతలు అధికంగా పెరుగుతున్న కారణంగా నీటి లభ్యత చాలా వరకు తగ్గిపోతుంది. కావున రైతులు వరి పంటను సాగుచేయవద్దని, ఆరుతడి పంటలను మాత్రమే వేసుకోవాలని సూచించారు. అలాగే మేల్, ఫిమేల్ వరి విత్తనాలను వేసేవారు కూడా పంట దిగుబడి చాలా వరకు తగ్గుతుందని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడం వలన పాలినేషన్ తక్కువగా జరుగుతుంది కావున పంట దిగుబడి తగ్గిపోతుందని సూచించారు. జీరో టిలేజ్ మొక్కజొన్న పద్దతిని సాగు చేయాలని సూచించారు. 100 నుండి 110 రోజుల పంటలను మాత్రమే సాగు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వేణు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి తిరుపతి, సర్పంచ్ మేకల సుజాత రవి, ఉప సర్పంచ్, రైతులు పాల్గొన్నారు. మర్రిపల్లిగూడెం గ్రామంలో వరి పంటను పరిశీలించారు. అలాగే వరి పంటలో వచ్చే తెగుళ్ళను చీడ పీడలను ఎలా నివారించుకోవాలని రైతులకు సూచనలు అందించారు. శనిగరం గ్రామంలో పత్తి పంట కోత ప్రయోగం ను పరిశీలించారు. భూగర్భ జలాలు అడుగంట కుపోతున్న వలన నీటి లభ్యత తక్కువగా ఉంటుందని, కావున తక్కువ నీటిని వినియోగించే పంటలైనటువంటి మొక్కజొన్న కూరగాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.

ప్రశాంత వాతావరణంలో ముగిసిన అసిస్టెంట్ సైంటిస్ట్ పరీక్ష

ప్రజాపక్షం/నంగారెడ్డి ; తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో పోల్యూషన్ కంట్రోల్ బోర్డులో అసిస్టెంట్ సైంటిస్టట (ఆరలిస్ట్ గ్రేడ్ II) పోస్టుల భర్తీకి శనివారం నిర్వహించిన కంప్యూటర్ ఆదారిత పరీక్ష (సిబిఆర్‌టీ) ప్రశాంత వాతావరణంలో ముగిసింది. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలోని గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పాండు తనిఖీ చేశారు. పరీక్షా నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించి అభ్యర్థుల హాజరు బయోమెట్రిక్ హాజరు నమోదు సీసి కెమెరాల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల్లో ఏలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలోని ప్రవేశించే అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసి అనుమతించడం సెల్‌ఫోన్లు , స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా హాలోకి అనుమంతించకుండా చర్యలు తీసుకోవడంపై ఆరా తీశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబందనలను తు.చ తప్పకుండా పాటిస్తూ పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని నిర్వాహకులకు సూచించారు. పరీక్ష సమయం పూర్తియ్యే వరకు నిబందనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం ,మద్యాహ్నం రెండు సెషన్లలో నిర్వహించగా మొత్తం 150 మంది అభ్యర్థులకు గాను 89 మంది హాజరైనట్లు తెలిపారు.

26న మహిర్షి వాల్మీకి జయంతి వేడుకలు

ప్రజాపక్షం/నంగారెడ్డి ; ఈ నెల 26న ఉదయం 10.30 గంటలకు సంగారెడ్డి సమీకృత జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు వివిద కుల సంఘాల ప్రతినిధులు ప్రజలు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు జగ్గారెడ్డి సూచన



ప్రజాపక్షం/సంగారెడ్డి ; ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల ఆధ్వర్యంలో ఢిల్లిలోని రామ్ లీలా మైదాన్‌లో నవంబర్ 1న భారీ బహిరంగ సభ జరగబోతుందని జగ్గారెడ్డి తెలిపారు. ఏఐసిసి పెద్దలు అధ్యక్షుడు మహేష్ గౌడ్, సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేకు ఈ సభకు సంగారెడ్డి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ముఖ్యనాయకులు, ,కార్యకర్తలు తప్పకుండా ఈ సభకు హాజరుకావాలని తెలిపారు. ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ,ముఖ్యనాయకులు ,కార్యకర్తలు తమ స్వంత ఖర్చులతో ఈ సభకు హాజరు కావాలని సూచించారు. నవంబర్ 1 ఉదయం 10 గంటల వరకు ఢీల్లి చేరుకుని సాయంత్రం 5 గంటలకు ఢీల్లి రామ్ లీలా మైదానంలో జరిగే సభకు హాజరై రాహుల్ గాంధీ ప్రసంగం విన్న తరువాత తిరుగు ప్రయాణం కావలని పేర్కొన్నారు.

అనుమతి లేకుండా పటాకులు, బాంబులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

ప్రజాపక్షం/హసన్ పర్తి : రానున్న దీపావళి పండుగను పురస్కరించుకొని హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా క్రాకర్స్ (పటాకులు) గాని, బాంబులు గాని నిల్వ ఉంచినా లేదా విక్రయించి నా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హసన్ పర్తి పోలీస్ ఇన్స్పెక్టర్ ఆకునూరి మహేందర్ పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మహేందర్ మాట్లాడుతూ, పండుగ వేళ ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. బాణసంచా విక్రయాలు జరపాలను కునే వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతులు (లైసెన్స్) పొందాలని స్పష్టం చేశారు. ముందస్తు అనుమతి లేకుండా నిల్వ ఉంచినట్లు గుర్తిస్తే సరుకును సీజ్ చేయడమే కాకుండా, బాధ్యులపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు పోలీసులకు సహకరించి, సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని ఇన్స్పెక్టర్ మహేందర్ కోరారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణమా.. నీటి కొలనుల నిర్వహణా!



ప్రజాపక్షం/నెక్కొండ: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాల్సిన హౌసింగ్ శాఖ అధికారులు వాటర్ క్యూరింగ్‌ను ఇలా కూడా చేయొచ్చని కొత్త అర్థం చెబుతున్నారా? వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న భవనంపై నిలిచిన నీటిలో ఆకులు, చెత్త పేరుకుపోవడం చూస్తుంటే ఇది వాటర్ క్యూరింగా, లేక వర్షపు నీటిని నిల్వ చేసే కొలనుగా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. నిర్మాణ పనుల్లో క్యూరింగ్ కోసం నీటిని వినియోగించడం అవసరమే.అయితే నీరు నిలిచిన తీరు, అందులో పేరుకుపోయిన చెత్తను చూస్తుంటే పర్యవేక్షణ ఎక్కడుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీరు నింపి మరచిపోయారా? వర్షపు నీరు నిలిచిందా? అన్నది అధికారులే స్పష్టం చేయాలి. పేదల సొంతింటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అధికారులు నిర్మాణ స్థలాల వద్ద ఇలాంటి పరిస్థితులు కనిపించకుండా చూడాల్సిన బాధ్యతా లేదా? పనులు చేయించడం మాత్రమే కాదు..వాటిని పరిశీలించి నాణ్యతను నిర్ధారించడం కూడా అధికారుల విధే..వాటర్ క్యూరింగ్ పేరుతో నీటి కొలను దర్శనమిస్తుంటే. ఇందిరమ్మ ఇళ్ల నాణ్యతను ఎవరు పర్యవేక్షిస్తున్నారన్నది ప్రజల ప్రశ్న. సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎల్ నినో ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/రాయపర్తిః ఎల్ నినో ప్రభావంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి వై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావం వలన భవిష్యత్తులో ఎదురయ్యే కరువు పరిస్థితులు సమస్యలపై అధికారులకు దిశా నిర్ధేశం చేసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరా పశు సంపద పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలలో మంచినీటి సమస్య ఏర్పడకుండా ఇంజనీరింగ్ అధికారులతో ముందస్తు చర్యలకు దిశా నిర్ధేశం చేయడం జరిగింది. అన్ని సమస్యలకు విబిజీ రాంజీ ద్వారా ఇంకుడుగుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్, ఫామ్ పండ్స్ లాంటివి ప్రజలందరూ నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ సిబ్బంది, అగ్రికల్చర్ ఆఫీసర్, వెటర్నరీ డాక్టర్లు, హెల్త్ డిపార్ట్‌మెంట్, ఇరిగేషన్ ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ, ఏపిఓ, మండల తహసీల్దారు, ఎంపిడిఓ, ప్రత్యేకాధికారి శ్రీకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రజాపక్షం/ వరంగల్ : ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలుపుతూ శనివారం వారికి మద్దతుగా బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, జిల్లా కార్యదర్శి గోలి సంధ్య ధర్నాలో కూర్చున్నారు. ఈసందర్భంగా బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని 12 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 17 విభాగాలలో పనిచేస్తున్న 17వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి అప్పటివరకు పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి మూడు సంవత్సరాలు గడిచిన ఆ ప్రయత్నాలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య శాఖ మంత్రి గత కొన్ని నెలల నుండి రాష్ట్రంలో ప్రత్యక్షంగా ఎక్కడ అమ్మబడటం లేదని ప్రజా వైద్య పైన ఈ ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా నాయకులు తంగేళ్ల సుజాత, పిట్టల శ్రీలత, సృజన ,మాధవి తదితరులు పాల్గొన్నారు

బ్యాలెట్ పేపర్ తుపాకీ గుండు కంటే బలమైనది



ప్రజాపక్షం/జాఫర్‌గడ్ : తుపాకీ గుండు కంటే బ్యాలెట్ పేపర్ ఎంతో బలమైనదని, ప్రజాస్వామ్యంలో ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదు, భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధమని జనగామ జిల్లా డీసీసీబీ జనరల్ సెక్రటరీ, జాఫర్ గడ్ మాజీ జెడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్ అన్నారు. ఓటు అనేది రాజ్యాంగబద్ధమైన హక్కు, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని, నాయకుల ఎంపికకు మార్గమని అన్నారు. మనం నిజాయితీగా ఓటు వేస్తే నిజాయితీగా పనిచేసే నాయకులు వస్తారని, ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చే ప్రజాస్వామ్యానికి అసలైన పునాది అని, సామాన్య పౌరుడైనా, ఈ దేశ ప్రధాని అయినా ఓటు విలువ ఒకటేనని పేర్కొన్నారు. ఓటు వేయకుండా వ్యవస్థను విమర్శించే హక్కు ఎవరికీ లేదని, కాబట్టి గ్రాడ్యుయేట్స్ అంతా ఓటు నమోదు చేసుకుని ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓట్ల ప్రక్రియలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్లమైన మనం మద్యానికి, డబ్బుకు ఓటును అమ్ముడుపోకుండా, మన భవిష్యత్తును చీకట్లోకి నెట్టుకోకుండా, మన ఓటు ద్వారా మన గళాన్ని వినిపించాలని, సమాజంలో మంచి మార్పును తీసుకురావడానికి మనవంతు కృషి చేయాలన్నారు. మన అలసత్వం వలన, మనం ఓటు వేయడానికి బద్ధకించినప్పుడు చెడు నాయకత్వం వచ్చే ప్రమాదం ఉందని, మన ఒక్క ఓటుతో ఏమవుతుంది అని అనుకోకుండా, ప్రతి నీటి చుక్క కలిస్తేనే సముద్రం అవుతుందని, ప్రతి ఓటు అమూల్యమైనదని గ్రహించాలన్నారు. గ్రాడ్యుయేట్ ఓటు నమోదుకు చివరి తేదీ నవంబర్ 6, 2026 నవంబర్ 2026 నాటికి డిగ్రీ పూర్తి చేసి 3 ఏళ్లు పూర్తి అయి ఉండాలని, గతంలో ఓటు ఉన్న వారు కూడా ఫారం 18 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యావంతుడు, యువకుడు సర్వోత్తమ్ రెడ్డి నల్లగొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున యువకుడు, అమెరికాలో ఉన్నత చదువులు చదివి, అక్కడి విలాసవంతమైన జీవితాన్ని వదిలి మన ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన విద్యావంతుడు శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పోటీ చేస్తున్నారని తెలిపారు. శాసనమండలి అంటే మేధావుల సభ అని, అక్కడికి ఒక మేధావి, చదువు విలువ తెలిసిన వ్యక్తి వెళ్లాలని, ఉస్మానియా యూనివర్సిటీలో చదివి, అమెరికాలో మాస్టర్స్ చేసిన సర్వోత్తమ్ రెడ్డికి నిరుద్యోగుల బాధలు, విద్యార్థుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. పార్టీ అధిష్టానం ఆశీస్సులతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సర్వోత్తమ్ రెడ్డి బరిలో ఉన్నారని, మన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే యువతకు ఉద్యోగాలు ఇస్తూ నిరుద్యోగుల పక్షాన నిలబడిందని, సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి శాసనమండలికి పంపితే, పట్టభద్రుల ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని అన్నారు. కాబట్టి మొదటి ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.

జఫర్‌గఢ్ మండల స్థాయి జానపద నృత్య పోటీలు



ప్రజాపక్షం/జఫర్‌గడ్ : రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు, జిల్లా విద్యాశాఖ సూచనలను అనుసరించి జఫర్‌గఢ్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి జానపద నృత్య పోటీలు నిర్వహించారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జఫర్‌గఢ్ ఆవరణలో నిర్వహించిన ఈ పోటీలకు మండల విద్యాధికారి మంగు జయప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 8వ, 9వ తరగతి విద్యార్థులు పాల్గొని జానపద నృత్య ప్రతిభను ప్రదర్శించారు. మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిమ్మంపేట విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించి, జిల్లా స్థాయిలో జరగనున్న జానపద నృత్య పోటీలకు అర్హత పొందారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా శిరీష, సునీతాదేవి, మంజుల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, వేణుగోపాల్, నక్క కుమార్, వంశీకృష్ణ, పిట్టల మహేందర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంచూరి సురేష్, పల్లె రాజిరెడ్డి, హరిప్రసాద్, విజయ్ కుమార్, సీఆర్పీ పుట్టా స్వామి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మామిడాల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత పొందిన తిమ్మంపేట విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు.

బాలన్నగూడెం యువతకు వాలీబాల్ కిట్ అందజేత



ప్రజాపక్షం/మంగపేట : క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు బడిశా ఆదినారాయణ అన్నారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ సెక్రెటరీ కుంజా సూర్య ఆదేశాల మేరకు శనివారం బాలన్నగూడెం గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్లను యువతకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బడిశా ఆదినారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ, క్రీడలు శారీరిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, స్నేహభావం, పరస్పర గౌరవం పెంపొందుతాయని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడల పైన ఆసక్తి పెంచుకొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని యువత చెడు వ్యాసనాలకు బానిసలు కాకుండా క్రీడాల వైపు మొగ్గు చూపాలని బడిశా ఆదినారాయణ యువతకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూతల కంటి రాజు, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు బిల్వాటి నరేష్, పాయం సతీష్, యూత్ కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూక్య కుమార్, బాలన్నగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు చీమల శీను, గ్రామ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నెలలు గడిచినా పూర్తికాని సీసీ రోడ్డు పనులు!



ప్రజాపక్షం/మంగపేట : మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామంలో తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు నెలలు గడుస్తున్నా పూర్తికాకపోవడంపై బిజెవైఎం నాయకుడు గాలి వేణు ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాఫలకంపై 27062025 తేదీ ఉండగా, ఇప్పటికీ రోడ్డు పనులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. ప్రస్తుతం రైతులకు వరికోతల సీజన్ కావడంతో రైతులు తమ పంటను పొలాల నుంచి ఇళ్లకు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాల్సి ఉంది. ఇలాంటి సమయంలో రోడ్డు పనులను రోజుల తరబడి గ్యాప్ ఇస్తూ చేపట్టడం వల్ల రైతులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గాలి వేణు ఆవేదన వ్యక్తం చేశారు రైతులకు అవసరమైన సమయంలో రోడ్డు పనులను వేగపంతం చేయాల్సింది పోయి జాప్యం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌పై ఉందని అన్నారు. పనుల పురోగతిని పంచాయతీరాజ్ శాఖ అధికారులు పర్యవేక్షించి, జాప్యానికి గల కారణాలను పరిశీలించాలని కోరారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్, సంబంధిత అధికారులు స్పందించి సీసీ రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. వరికోతల సమయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని బిజెవైఎం నాయకుడు గాలి వేణు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గౌడ సంఘం అధ్యక్షులుగా మండ రవి గౌడ్

ప్రజాపక్షం/గణపురంః జిల్లాలోనే అతి పెద్ద గీత సహకార సొసైటీ అయినా గౌడ సంఘం అధ్యక్షుడిగా మండ రవి గౌడ్ డ్రా పద్ధతిలో ఎన్నిక య్యారు. ఉపాధ్యక్షులుగా మచ్చిక శంకర్‌గౌడ్‌లు ఎన్నిక కాగా నూతన కమిటీ సంవత్సరం పాటు కొనసాగనుంది. నూతనంగా ఎన్నికైన కమిటీకి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సైని కలిసిన సర్పంచ్ రామకృష్ణ



ప్రజాపక్షం/లింగాలఘణపురం:మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు సర్పంగ రామకృష్ణ శనివారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కల్తీ కిషోర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామర కావ్య ప్రభాకర్ వార్డు సభ్యులు బత్తిని వేణు గౌడ్ గొర్రె సంపత్ నల్ల అజయ్ నల్ల విల్సన్ బొజ్జం సునీత ప్రభాకర్ మాజీ ఎంపిటిసి మోటే వాణిశ్రీ వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ ఎల్ల స్వామి కాంగ్రెస్ నాయకులు బొజ్జం ఆసంద్ ఎనగందుల భాస్కర్ చిట్ల తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి

ప్రజాపక్షం/చిట్యాలఃమండలంలోని నైన్‌పాక గ్రామంలోని శ్రీశ్రీశ్రీ నాపాక సర్వతోభద్ర లక్ష్మీ నరసింహస్వామి ఆది ఏకశిలా క్షేత్రాన్ని చల్లగరిగ వాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ బండి సంపత్‌కుమార్, డైరెక్టర్ ఇందిర ఆధ్వర్యంలో విద్యార్థులు ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన ఆలయం నైన్‌పాక గ్రామంలో ఉండడం భూపాలపల్లి జిల్లాకు గర్వకారణమన్నారు. ప్రభుత్వం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని కోరారు. క్షేత్ర ప్రాశస్త్యాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, రవీందర్,సబిత,పరమేశ్వరి,విద్యార్థులు పాల్గొన్నారు.